జిల్లా పరిషత్‌లో పదోన్నతులు

కర్నూలు(న్యూసిటీ), ఫిబ్రవరి 8: జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న అటెండర్లకు రికార్డు, ల్యాబ్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో పదోన్నతి పొందిన ఏడుగురికి జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఎం.శ్రీవాణి, కే మౌనిక, బి.చైతన్య, టి.శ్రీదేవి, పి.సందీప్‌కుమార్, కే సత్యనారాయణరెడ్డిలు రికార్డు అసిస్టెంట్లుగా, జయమ్మకు ల్యాబ్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించారు.


ఈ ఫొటోలో కనిపిస్తున్నది.. పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలం పసుపుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం. ఈ సంఘం పరిధిలో రూ.5 లక్షల రుణబకాయిలు మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిలు చెల్లించకుంటే పొలాలు వేలం వేస్తామంటూ రైతులకు నోటీసులు జారీ చేస్తామని సంఘం అధికారులు అంటున్నారు.

పసుపుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం



రైతు నెత్తిన వేలం పిడుగు

అన్నదాత మళ్లీ పెనుగండంలో పడ్డాడు. ఒకవైపు పంటలు దక్కక విలవిల్లాడుతుంటే... మరో వైపు రుణాలు చెల్లించాలంటూ బ్యాంకులు తాఖీదులు జారీ చేస్తున్నాయి. ఇంకో వైపు మళ్లీ సాగు కోసం కొత్త రుణాలు లభించని దుస్థితి. బ్యాంకుల రుణాలు, సాగు కోసం ప్రైవేటు అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఇంత చేసినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక అన్నదాత పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నిరాశ నిస్పృహలతో జిల్లా కొట్టుమిట్టాడుతున్నాడు. జగన్ ఆదుకుంటాడని ఐదేళ్ల క్రితం నమ్మి ఓటేస్తే నేడు నట్టేట ముంచాడని రైతులు తల పట్టుకుంటున్నారు.



- పొలం వేలం వేస్తామంటూ బ్యాంకుల నోటీసులు
- రుణ బకాయిలు చెల్లించాలని ఒత్తిడి
- ఆందోళనకు గురవుతున్న అన్నదాతలు

కర్నూలు(అగ్రికల్చర్), ఫిబ్రవరి 8: ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఉమ్మడి జిల్లాలోని అన్నదాతలు పస్తులతో కాపురం చేస్తున్నారు. పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చేందుకు వలసబాట పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉండాల్సింది పోయి.. వారి మెడపై రుణాల కత్తి పెట్టింది. ఇందులో భాగంగానే రుణాల బకాయిలు చెల్లించకుంటే వేలం వేస్తామంటూ బ్యాంకులు నోటీసులను జారీ చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

- ముఖ్యమంత్రి తర్వాత ఆ స్థాయి హోదా ఉన్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇలాఖలోనే పరిస్థితి దారుణంగా ఉంది. డోన్ సహకార బ్యాంకు పరిధిలో దాదాపు 200 మంది రైతులు పేరుకుపోయిన రుణ బకాయిలు చెల్లించాలని, లేకపోతే పొలాలు వేలం వేస్తామని నోటీసులు జారీ చేశారు. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.



మొండి బకాయిల ముద్ర వేసి..

ఐదేళ్లుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని లక్షలాది మంది రైతులు పంటలు చేతికందక నష్టాల పాలయ్యారు. పంటల సాగు కోసం వ్యాపారుల వద్ద తీసుకున్న అప్పులు తీర్చేందుకు రైతు కుటుంబాలు వలసబాట పడుతున్నాయి. ఈ దుర్భర పరిస్థితుల నుంచి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిపై కఠినంగా వ్యవహరిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 99 వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘాల్లో ఏటా 4 లక్షల మంది రైతులు పంటల సాగు కోసం రుణాలు తీసుకుంటున్నారు. మరోవైపు పొలాలను అభివృద్ధి చేసుకునేందుకు దీర్ఘకాలిక రుణాలను కూడా పొందుతున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు దీర్ఘకాలిక రుణాలను తీసుకున్నారు. ఈ రైతుల్లో చాలా మంది అష్టకష్టాలు పడి రుణ బకాయిలను చెల్లిస్తుండగా కొంతమంది మాత్రం దీర్ఘకాలిక రుణబకాయిలు చెల్లించలేకపోతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రూ.50 కోట్లకు పైగానే మొండి బకాయిలు రైతుల నుంచి వసూలు కావాల్సి ఉందని, చాలా సార్లు నోటీసులు జారీ చేశామని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సీఈవోలు చెబుతున్నారు.

పొలాలను వేలం వేసేందుకు నోటీసులు జారీ

ఉన్నతాధికారుల ఆదేశాలు, హెచ్చరికలతో దిక్కుతోచని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 99 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సీఈవోలు రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. చాలా సంఘాల పరిధిలోని రైతులకు ఇప్పటికే నోటీసులు అందాయి. కృష్ణానగర్‌లోని కర్నూలు సహకార బ్యాంకు పరిధిలో రూ.కోటి దాకా రైతుల నుంచి అందాల్సి ఉందని ఆ బ్యాంకు అధికారులు చెబుతున్నారు. డోన్ బ్యాంకు సహకార పరిధిలో అత్యధికంగా రూ.19 కోట్లు 219 మందికిపైగా రైతుల నుంచి వసూలు కావాల్సి ఉందని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా మొత్తం మీద రూ.50 కోట్లకు పైగానే దీర్ఘకాలిక రుణబకాయిలు ఉన్నాయని, వీటిని వసూలు చేయాలంటే రైతుల పొలాలను వేలం వేసేందుకు నోటీసులు జారీ చేయక తప్పడం లేదని సహకార సంఘాల సీఈవోలు చెబుతున్నారు.



స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్లకు ఏర్పాట్లు చేయండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ సృజన


ఆర్‌యూలో భవనాలను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ తదితరులు

కర్నూలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 8: రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్, రిసెప్షన్ సెంటర్లకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ డాక్టర్ జి. సృజన ఆదేశించారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆర్వోలు, నియోజకవర్గ కేంద్రాల తహసీల్దార్లు, సంబంధిత నోడల్ అధికారులతో కలిసి కలెక్టర్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ బ్లాకులో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాకులో 2 నియోజకవర్గాలు, ఆడిటోరియంలో 2 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బ్లాకల పక్కనే రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా పోలింగ్ సామగ్రిని అందజేయడం సులభంగా ఉంటుందని అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తాగునీరు, భోజన సదుపాయం, బాత్‌రూం సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పూర్తిగా బాధ్యత తీసుకుని స్ట్రాంగ్ రూమ్స్‌కు కావాల్సిన ఏర్పాట్లన్నీ చేసుకోవాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, డీఆర్వో మధుసూదన్‌రావు, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, డీటీసీ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ రీ నోటిఫికేషన్ ఇవ్వాలి

కలెక్టరేట్ ముందు అభ్యర్థులు, ఏఐవైఎఫ్ నాయకుల ధర్నా



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

కర్నూలు(కలెక్టరేట్), ఫిబ్రవరి 8: మెగా డీఎస్సీకి రీ నోటిఫికేషన్ ఇవ్వాలని డీఎస్సీ పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి మూడు నెలలు సమయం ఇవ్వాలని, అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ ధర్నా నిర్వహించారు. కార్యక్ర మానికి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు అధ్యక్షతన వహించగా.. రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 15 లక్షలకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే.. 6,100 పోస్టులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటి ఫికేషన్ విడుదల చేయడం ఏమిటని జగన్‌పై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి కారుమంచి, సహాయ కార్యదర్శులు భీసన్న, శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, మహేష్, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

ఎండు మిర్చి అధరహో

- రూ.8 వేలకు అదనంగా ఎగబాకిన ధర
- క్వింటం గరిష్ఠ ధర రూ.31,050
- ఎండు మిర్చి రైతుల్లో ఆనందం



కర్నూలు(అగ్రికల్చర్), ఫిబ్రవరి 8: ఎండుమిర్చి రైతుల పంట పండింది. చాలా కాలం తర్వాత ఎండు మిర్చికి మంచి ధరలు వచ్చాయి. క్వింటం ఏకంగా రూ.31,050 పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి గురువారం కర్నూలు మార్కెట్ యార్డుకు 874 క్వింటాళ్ల ఎండుమిర్చి అమ్మకానికి వచ్చింది. బుధవారం కర్నూలు మార్కెట్‌యార్డులో ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.22 వేలు పలుకగా.. గురువారం ఏకంగా రూ.31,050కు ఎగబాకింది. మధ్యస్థ ధర రూ.20,399, కనిష్ఠ ధర రూ.3,005 రైతులకు దక్కింది. ఎండుమిర్చితో పాటు వాము ధర కూడా గురువారం భారీగా పెరిగింది. గరిష్ఠ ధర రూ.25,139కు చేరింది. మధ్యస్థ ధర రూ.5,240, కనిష్ఠ ధర రూ.1,007కు చేరిందని సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గోవిందు తెలిపారు. వాము తూకం సమయంలో ఎటువంటి అక్రమాలు జరగకుండా తమ సిబ్బంది అదనపు సెక్రటరీలు, సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు ఎలక్ట్రానిక్ కాటాల వద్దే నిఘా వేయాలని ఆదేశించామన్నారు. మిగులు వామును తూకం వేయకుండా ఏదో ఒక ధరకు రైతులపై ఒత్తిడి తెచ్చి కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సెక్రటరీ గోవిందు, అదనపు సెక్రటరీలు రెహిమాన్ తెలిపారు. ఉల్లికి క్వింటాపై రూ.200కు తక్కువగా ధర నిర్ణయించడంతో మళ్లీ ధర తగ్గిపోతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. క్వింటా ఉల్లికి గరిష్ఠ ధర రూ.1,309, మధ్యస్థ ధర రూ.817, కనిష్ఠ ధర రూ.297 చొప్పున ధర పలికింది. వేరుశనగ ధర స్థిరంగా కొనసాగుతోంది. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ సంవత్సరం ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. దీనికి తోడు తెగుళ్ల ప్రభావం కూడా ఎక్కువ కావడంతో ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి రావాల్సింది పోయి.. మూడు క్వింటాళ్లకు మాత్రమే పరిమితమైపోయింది. కనీసం ధర అయినా ఆశాజనకంగా ఉంటుందేమోనని రైతులు ఆశించినా వ్యాపారులు ధరను పెంచడం లేదు. గరిష్ఠ ధర క్వింటాకు రూ.7,173, మధ్యస్థంగా రూ.5,899, కనిష్ఠంగా రూ.4,512 మాత్రమే రైతులకు దక్కుతోంది.

శ్రీశైలం రిజర్వాయర్ పరిశీలన


పరిశీలిస్తున్న ఎన్‌డీఎస్ఏ, కేఆర్ఎంబీ బృందం

శ్రీశైలం, ఫిబ్రవరి 8: శ్రీశైలం జలాశయాన్ని గురువారం ఎన్‌డీఎస్ఏ, కేఆర్ఎంబీ బృందం సభ్యులు పరిశీలించారు. ఎన్‌డీఎస్ఏ చైర్మన్ వివేక్ త్రిపాఠి, సాంకేతిక సభ్యుడు రాకేష్ కాస్యం కేఆర్ఎంబీ సభ్యుల బృందంతో జలాశయం భద్రత, నీటినిల్వల వినియోగం, డ్యాం క్రస్టుగేట్లు, గ్యాలరీ, రోప్స్, ప్లంజ్‌పూల్ మొదలైన వాటిని పరిశీలించారు. 2009లో వచ్చిన వరదప్రవాహానికి జలాశయం పరిస్థితి ఎలా ఉండిందని డ్యాం అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈ కబీర్‌బాషా మాట్లాడుతూ నేషనల్ జలశక్తి సూచనల మేరకు డ్యాం జలాశయం ఎన్‌డీఎస్ఏ, కేఆర్ఎంబీ బృందం పరిశీలించి డ్యాం స్థితిగతులను క్షుణ్ణంగా తెలుసుకున్నారని అన్నారు. అలాగే జలాశయం ముందుభాగంలోని ప్లంజ్‌పూల్ నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారన్నారు. డ్యాం మూడు గ్యాలరీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారన్నారు. అదేవిధంగా జలాశయం క్రస్టుగేట్ల పనితీరును పరిశీలించారని తెలిపారు. గతంలో జలాశయం మరమ్మతులకు రూ. 135 కోట్ల అంచనాతో ప్రతిపాదనలను ప్రపంచబ్యాంక్‌కు పంపించామని ఎన్‌డీఎస్ఏ, కేఆర్ఎంబీ సభ్యుల దృష్టికి తీసికెళ్లారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం పనితీరుకు ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు.


గుంతకల్లు రైల్వేస్టేషన్ ఆవరణలో కూర్చున్న పత్తికొండ ఆశా వర్కర్లు


ఎమ్మిగనూరులో ఆశా కార్యకర్తలను పోలీస్ జీపులో ఎక్కిస్తున్న పోలీసులు

ఆశాలపై ఉక్కు పాదం

- 'చలో విజయవాడ'ను భగ్నం చేసిన పోలీసులు
- ఎక్కడికక్కడ అరెస్టులు
- ఆంక్షలను లెక్కచేయక వెళ్లిన ఆశ కార్యకర్తలు


ఆదోని పోలీసుల అదుపులో ఉన్న ఆశా కార్యకర్త

కర్నూలు హాస్పిటల్/పత్తికొండ/ ఆదోని/ ఎమ్మిగనూరు/ కోసిగి, ఫిబ్రవరి 8: సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ చేపట్టిన ఆశా కార్యకర్తలను జిల్లా వ్యాప్తంగా పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో మెడికల్ లీవ్స్ తదితర డిమాండ్లతో ఆందోళన చేపట్టేందుకు ఏపీ ఆశాకార్యకర్తల సంఘం, సీఐటీయూ చలో విజయవాడకు పిలుపునిచ్చాయి. దీంతో వియజవాడకు వెళ్లవద్దని హెచ్చరిస్తూ జిల్లా వ్యాప్తంగా పలువురు ఆశా కార్యకర్తలకు పోలీసులు బుధవారమే నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఆదోని, ఆలూరు, పత్తికొండ, కోసిగి, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల నుంచి ఆశా కార్యకర్తలు విజయవాడకు వివిధ మార్గాల్లో వెళ్లారు. మరికొందరిని పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించి, రాత్రి వదిలిపెట్టారు. పత్తికొండ డివిజన్ నుంచి భారీగా ఆశ కార్యకర్తలు తరలివెళ్లారు. అయితే వారిని గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో పోలీసులు బలవంతంగా అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా కోసిగి మండలం నుంచి కొందరు ఆశా కార్యకర్తలు ముందస్తు ప్రణాళికతో రెండు రోజుల క్రితమే విజయవాడకు వెళ్లారు. విషయం తెలుసుకున్న కోసిగి ఎస్ఐతో పాటు పోలీసులు ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు వెంకటమ్మ ఇంటికి వెళ్లి ఆమె భర్తను బెదిరించారు. అంతేకాకుండా తన భర్త ఫోన్ నుంచి పోలీసులు బెదిరించినట్లు వెంకటమ్మ వాపోయింది. 'మా హక్కుల కోసం మేము ధర్నా చేయడం తప్పు ఎలా అవుతుంది సార్..' అంటూ ఆమె పోలీసులకు దీటుగా సమాధానమిచ్చారు. కోసిగి మండల పోలీసుల సమాచారంతో విజయవాడలో ఉన్న ఆశా వర్కర్లను నిర్బంధించి బయటకు రాకుండా చేశారు. విజయవాడ నుంచి పోలీసుల బస్సులో బలవంతంగా ఎక్కించి అక్కడి నుంచి తీసుకెళ్లి గుంటూరు దిశా పోలీస్‌స్టేషన్‌లో సుమారు 10 గంటల పాటు పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ప్రభుత్వ తీరు, పోలీసుల తీరును నిరసిస్తూ తమ డిమాండ్లను పరిష్కరించాలని గుంటూరు జాతీయ రహదారిపై ధర్నాలో పాల్గొన్నట్లు ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు వెంకటమ్మ తెలిపారు. అయితే పోలీసులు ఆశా వర్కర్ల ఇళ్లకు వచ్చి బెదిరించడం సబబు కాదని ఆశా వర్కర్ల నాయకురాలు సుజాత పోలీసుల తీరుపై మండిపడ్డారు.



ఎమ్మిగనూరు టౌన్ : ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు

అగ్రిగోల్డు బాండ్లు వాపసు

కర్నూలు(లీగల్), ఫిబ్రవరి 8: అగ్రిగోల్డు కంపెనీకి చెందిన బాండ్లను లోక్ అదాలత్‌లో వాపసు చేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్ వెంకట నాగశ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన అగ్రిగోల్డు బాధితులకు సంబంధించిన రూ.10వేలకు లోబడి ఉన్న బాండ్లు, ఒకటికన్నా ఎక్కువగా కలిగి ఉన్న బాండ్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో వాపసు చేసుకున్నారని ఆయన తెలిపారు. బాధితులు తమ ఒరిజినల్ రసీదులను లోక్ అదాలత్ కార్యాలయంలో అందజేసి బాండ్లను వాపసు తీసుకోవాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

శాశ్వత లోక్ అదాలత్‌లో
ఇద్దరు విద్యార్థులకు న్యాయం

కర్నూలు(లీగల్), ఫిబ్రవరి 8: కళాశాలలో కోర్సులు పూర్తయినా కూడా సర్టిఫికెట్లు ఇవ్వకుండా తమ కళాశాల జాప్యం చేస్తోందని శాశ్వత లోక్‌అదాలత్‌ను ఆశ్రయించిన ఇద్దరు డిగ్రీ విద్యార్థులకు సత్వర న్యాయం లభించింది. కర్నూలుకు చెందిన ఇద్దరు డిగ్రీ విద్యార్థులు డి.అమృత్‌రాజ్ అశోక్, కే.డేనియల్ జాన్‌లు ఎస్కే యూనివర్సిటీ దూరవిద్య ద్వారా స్థానిక ఎస్టీబీసీ కళాశాలలో తమ డిగ్రీని పూర్తి చేశారు. అయితే వారికి కళాశాల టీసీ, మైగ్రేషన్ సర్టిఫికెట్లు సత్వరంగా అందజేయలేదు. దీంతో ఆ విద్యార్థులు శాశ్వత లోక్‌అదాలత్‌ను ఆశ్రయించగా.. ఎస్టీబీసీ కళాశాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది. దీంతో ఇరుపక్షాలకు ఆమోదకరంగా కేసును పరిష్కరించి విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాల అధికారులు శాశ్వత లోక్‌అదాలత్‌లో అందజేశారు. ఈ సందర్భంగా శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్ మాట్లాడుతూ ప్రజాప్రయోజిత వివాదాలను శాశ్వత లోక్‌అదాలత్ ద్వారా సత్వరంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్‌అదాలత్ సభ్యులు టి.శివశంకర్ రెడ్డి, డి.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీడీఆర్‌లో గనుల సమాచారం
డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్


సదస్సులో పాల్గొన్న గనుల శాఖ అధికారులు

కర్నూలు(అర్బన్), ఫిబ్రవరి 8: ఖనిజాలు, భూములు, గనుల శాఖకు చెందిన 14 రకాల వివరాలను నేషనల్‌సైన్స్ జియో డేటా రికవరీ సెంటర్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచినట్లు గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు గురువారం విజయవాడలోని పార్క్‌హయత్ హోటల్‌లో జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా నుంచి రాజశేఖర్‌తో పాటు బనగానపల్లె ఏడీ రాజగోపాల్, నంద్యాల ఏడీ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల్లోని ఫీల్డ్ స్టడీస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఎన్‌జీడీఆర్ పోర్టల్‌లో అందుబాటులో కేంద్రప్రభుత్వం ఉంచిందని వారు తెలిపారు.

సమర్థవంతంగా పని చేస్తే ఫలితాలు అద్భుతం
- ప్రజాసేవతోనే విద్యుత్ ఉద్యోగులకు గుర్తింపు
- దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ కె.సంతోషరావు


విద్యుత్ ఉద్యోగులను సన్మానిస్తున్న సీఎండీ కె.సంతోషరావు, ఎస్ఈ ఎం ఉమాపతి

కల్లూరు, ఫిబ్రవరి 8: సమర్థవంతంగా పని చేస్తే ఫలితాలు ఎంత అద్భుతంగా ఉంటాయనడానికి కర్నూలు జిల్లా విద్యుత్‌శాఖ చక్కటి ఉదాహరణ అని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు అన్నారు. గురువారం విద్యుత్ భవన్‌లోని కర్నూలు సర్కిల్ ఎస్ఈ ఎం.ఉమాపతి ఆధ్వర్యంలో మిచాంగ్ తుఫాన్‌లో విశిష్ట సేవలందించిన ఉద్యోగులకు ఉత్తమసేవా పురస్కారాలను సీఎండీ అందజేశారు. ఈ సందర్భంగా కె.సంతోషరావు మాట్లాడుతూ నెల్లూరు సర్కిల్లో మిచాంగ్ తుఫాన్ వల్లదెబ్బతిన్న 33కెవి, 11కెవి విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు సీఎండీ ఆదేశాలను అందుకున్న గంటల వ్యవధిలోనే ఎస్ఈ ఉమాపతి పనులు మొదలు పెట్టారన్నారు. ఆ సమయంలో తుఫాన్ ఎక్కడ తీరం దాటుతుందో అర్థంకాని పరిస్థితుల్లో నెల్లూరుకు వచ్చిన కర్నూలు జిల్లా ఇంజనీర్లు, ఉద్యోగులు, సిబ్బంది శక్తివంచన లేకుండా యుద్ధప్రతిపాదికన పనిచేశారని అన్నారు. వినియోగదారులకు అతితక్కువ సమయంలో విద్యుత్ సరఫరా ఇవ్వడానికి కృషిచేశారని అభినందించారు. ప్రజా సేవతోనే విద్యుత్ ఉద్యోగులకు గుర్తింపు, గౌరవం వస్తుందని అన్నారు. కర్నూలు సర్కిల్ క్రమశిక్షణకు మారుపేరని ఎస్ఈ ఎం.ఉమాపతి ఆధ్వర్యంలో వరుసగా రెండో సారి జిల్లా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం ఆనందంగా ఉందని సీఎండీ కె.సంతోషరావు అన్నారు. అనంతరం మిచాంగ్ తుఫాన్‌లో సేవలందించిన ఉద్యోగులను సీఎండీ సత్కరించి ప్రశంశా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఈలు, ఏడీఈలు, ఏఈలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్జరీ వికటించి వ్యక్తి మృతి


బాల మద్దిలేటి మృతదేహం

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 8 : నంద్యాలలోని ఇండస్ గుండె ఆసుపత్రిలో సర్జరీ వికటించి బాల మద్దిలేటి (35) అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి యాజమాన్యంపై ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. నంద్యాలలోని సాయిబాబానగర్‌కు చెందిన వ్యాపారి బాలమద్దిలేటికి మూడు రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో నంద్యాల శ్రీనివాస సెంటర్‌లోని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించి గుండెకు సర్జరీ చేయాలని వైద్యులు తెలిపారు. ఈ మేరకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఆపరేషన్ చేయించారు. ఆ తర్వాత పేషెంట్ బాగున్నాడని వైద్యులు చెప్పారు. అయితే పేషెంట్ శరీరంలో కిడ్నీ సంబంధిత వ్యాధి ఉండటం వల్ల డయాలసిస్ చేయాలని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీనికి అదనంగా రూ.1.5 లక్షలు వసూలు చేశారు. ఆ తర్వాత బాల మద్దిలేటి కోమాలోకి వెళ్లాడు. ఈ సంగతి తమ వద్ద దాచిపెట్టి ఆపరేషన్ ముందు ఇచ్చిన మత్తు ఇంకా వీడలేదని కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు. ఆ తర్వాత బాలమద్దిలేటి మృతి చెందాడని వైద్యులు చెప్పడంతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ సీఐ చలపతి, సిబ్బంది ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

పోలీసుల తీరుపై మండిపాటు: బాధితుల పక్షాన నిలిచి న్యాయం చేయాల్సిన పోలీసులు ఆసుపత్రి యాజమాన్యం పక్షాన నిలబడి మాట్లాడుతు న్నారని బాధితులు మండిపడ్డారు. ఘటన మీద విచారణ జరపకుండా ఆందోళనకు దిగిన వారిని, అక్కడ ఉన్న మీడియా వారిని పోలీసులు బలవంతంగా ఆసుపత్రి మొదటి అంతస్తు నుంచి కిందికి పంపించారు. న్యాయం జరగాలని ఆసుపత్రి ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు.

దేవదాయ శాఖలో పదోన్నతులు

కర్నూలు(అర్బన్), ఫిబ్రవరి 8: దేవదాయ శాఖలో పని చేస్తున్న నలుగురు సహాయ కమిషనర్లకు ఉప కమిషనర్లుగా పదోన్నతి కల్పిస్తూ విజయవాడ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలో కర్నూలు ఇన్‌చార్జి ఉప కమిషనర్‌గా విధుల్లో కొనసాగుతున్న గురుప్రసాద్‌కు పదోన్నతి కల్పిస్తూ రెగ్యులర్ ఉప కమిషనర్‌గా, కర్నూలు జిల్లాలో సహాయ కమిషనరుగా విధులు నిర్వహిస్తున్న ఎం రామాంజనేయులుకు ఉప కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం రంగాపురంలో వెలసిన మద్దిలేటి స్వామి కార్యనిర్వహణాధికారిగా నియమించారు. జేఈవో విధులు నిర్వహిస్తున్న కే వాణికి ఉప కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పంపించారు. సహాయ కమిషనర్ హెచ్‌జీ వెంకటేష్‌కు ఉప కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఉరుకుంద ఈరన్న దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉత్తర్వులు జారీ చేశారు. వీరు గురువారం సాయంత్రం బాధ్యతలు తీసుకున్నట్లు జిల్లా దేవదాయ శాఖాధికారులు పేర్కొన్నారు.

జగన్ పాలనలో ఎటు చూసినా దోపిడే : టీడీపీ


బీటీ నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావు యాదవ్

కర్నూలు(అర్బన్), ఫిబ్రవరి 8: జగన్ పాలనలో ఎటు చూసినా దోపిడీ కనిపిస్తున్నదని శాసన మండలి ఉప నాయకుడు, జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు అన్నారు. గురువారం బడ్జెట్‌పై శాసన మండలిలో ఆయన స్పందిస్తూ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడి తప్ప మరోటి లేదన్నారు. విద్యార్థుకిచ్చే ట్యాబ్స్‌లో రూ. వెయ్యి కోట్ల అవినీతి, నాడు-నేడు పేరుతో రూ3 వేల కోట్ల దోపిడీ, జగనన్న విద్యాదీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కట్ చేసిన జగన్ ప్రభుత్వం, నాసిరకం మద్యం విక్రయంతో 30 వేల మంది ప్రాణాలను పొట్టన పెట్టుకోవడం, తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ రద్దు, 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపడం, సున్నా వడ్డీ పంట రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ. 3 లక్షలకు కుదించడం, బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్ల దారి మళ్లించడం వంటి విధానాలతో జగన్ ప్రభుత్వం అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందని అన్నారు.

బుగ్గనను సాగనంపుదాం

అంకెల గారడితో రాష్ట్రాన్ని అథోగతి పాలు చేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని సాగనంపుదామని బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనరు వై. నాగేశ్వరరావు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బడ్జెట్‌పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం అభ్యర్థి ఎంపికపై ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని కోరారు. రూ. 13 వేల రెవెన్యూ లోటును. రూ. 44వేల కోట్లకు, రూ. 35 వేల ద్రవ్య లోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రం అప్పులు రూ. 11.58 లక్షల కోట్లు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధరలు పెంపు, పన్నుల భారం, రిజిస్ట్రేషన్ ఫీజు పెంపు, విద్యుత్ చార్జీలు పెంపుతో రాష్ట్ర ప్రజలు నలిగిపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షుడు డీ. జేమ్స్, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు హనుమంతరాయ చౌదరి, మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్షావలి పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- నలుగురికి తీవ్ర గాయాలు
- 16 మందికి స్వల్ప గాయాలు


నుజ్జునుజ్జయిన ఆర్టీసీ బస్సు ముందు భాగం


గాయాలైన ప్రయాణికులు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 8: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి 40పై ఓర్వకల్లు గ్రామ సమీపాన గుట్టపాడు స్టేజీ వద్ద గురువారం మధ్యాహ్నం లారీని బస్సు ఢీకొనడంతో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. 16 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనా స్థలాన్ని ఓర్వకల్లు ఎస్ఐ రాజారెడ్డి సందర్శించి క్షతగాత్రులను హైవే పెట్రోలింగ్ వాహనం, 108 వాహనాల్లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గుట్టపాడు స్టేజి వద్ద రాజస్థాన్‌కు చెందిన లారీ నంద్యాలకు వెళ్తుండగా.. టైరు పంక్చర్ కావడంతో లారీ డ్రైవర్ ఖనలేజ్ టైరును పంక్చర్ వేయించుకుని కదులుతుండగా.. వెనుకవైపు నుంచి నంద్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో అందులో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. మధుసూదన్‌రావు, నక్కాదేవి, కీర్తన, బస్సు డ్రైవర్ రాముడు తీవ్రంగా గాయపడ్డారు. మరో 16 మందికి స్వల్పగాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

నేటి నుంచి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ


పోస్టర్‌ను విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో

కర్నూలు(హస్పిటల్), ఫిబ్రవరి 8: నులి పురుగుల బారిన పడిన పిల్లలు శారీరకంగా, మానసికంగా బలహీన పడతారని కర్నూలు డీఎంహెచ్‌వో డాక్టర్ బి.రామగిడ్డయ్య అన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ చిన్నారుల్లో అనారోగ్య సమస్యకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు శుక్రవారం జాతీయ నులి పురుగుల నివారణ దినం నిర్వహిస్తున్నామన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. 1-2 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు 1/2 మాత్రను పొడి చేసి శుభ్రమైన నీటిలో కలిపి తాపాలని సూచించారు. 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న బాలబాలికలకు 400 ఎంజీ మాత్రను భోజనం చేసిన తర్వాత చప్పరించి తినిపించాలని వైద్యాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ మాత్రలు మింగడం వల్ల ఎలాంటి దుష్పరిణామాలు ఉండవని, నులిపురుగులు కడుపులో ఉండటం వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత వస్తాయన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించడం వల్ల నులి పురుగుల వ్యాప్తిని నివారించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ హేమలత, డెమో ప్రమీలాదేవి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు మహా శివరాత్రిపై కలెక్టర్ సమావేశం

శ్రీశైలం, ఫిబ్రవరి 8: శ్రీశైల క్షేత్రంలో మార్చి 1 నుంచి 11 వరకు జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కె. శ్రీనివాసులు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు. దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూములో ఈ సమావేశం జరగనుంది.

20 గడ్డివాములు దగ్ధం


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

హొళగుంద, ఫిబ్రవరి 8: మండలంలోని హెబ్బటం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శేషప్ప, ఈరన్న, హనుమంతు, నాగేష్‌తో పాటు మరో పదిమంది గడ్డివాములు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం గురువారం జరిగింది. తెల్లవారుజామునన గడ్డివాముల నుంచి దట్టమైన పొగలు రావడం గమనించినట్లు గ్రామస్థులు భీమేష్, పీర్‌సాబ్ గురువారం తెలిపారు. ఆలూరు, ఆదోని అగ్నిమాపక అధికారులు వచ్చి మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. గడ్డివాముల విలువ సుమారు రూ. 3 లక్షలకు పైగా ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని తహసీల్దార్ ప్రసాద్‌రాజు పరిశీలించారు.

మంత్రాలయంలో భక్తుల రద్దీ





మంత్రాలయం, ఫిబ్రవరి 8. రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో మంత్రాలయం కిక్కిరిసింది. గురువారం దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, ప్రధాన రహదారులు, మధ్వమార్గ్ కారిడార్, భక్తులతో కోలాహలంగా మారాయి. భక్తులు రథోత్సవాలలో పాల్గొని మఠం పీఠాధిపతి ఆశీస్సులు పొందారు.

శాశ్వత సేవకు రూ.1.25 లక్షల విరాళం

మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగుళూరుకు చెందిన వర మహా లక్ష్మమ్మ అనే భక్తురాలు రూ.1.25 లక్షలు శాశ్వతసేవ కు విరాళం ఇచ్చినట్లు మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి తెలిపారు. దాతల కుటుంబానికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు స్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

రమణీయంగా రజిత రథోత్సవం

మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయల రజిత రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అర్చకులు బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజిత రథంపై ప్రహ్లాదరాయలను ఊరేగించారు. అనంతరం ఊంజల సేవ చేశారు.

మంత్రాలయం చేరుకున్న పీఠాధిపతి

మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు పది రోజుల ధార్మిక పర్యటన ముగించుకుని గురువారం తెల్లవారుజామున మంత్రాలయం చేరుకున్నారు. గత పది రోజులుగా బెంగుళూరు, తిరుపతిలో ధార్మిక పర్యటన చేస్తూ అక్కడే సంస్థాన పూజలు చేశారు.

అంతర్రాష్ట్ర
దొంగ అరెస్టు
బంగారు ఆభరణాలు, నగదు రికవరీ


నిందితుడి అరెస్టు చూపుతున్న ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య

శిరివెళ్ల, ఫిబ్రవరి 8 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో దొంగతనానికి పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను శిరివెళ్ల పోలీసులు అరెస్టు చేశారు. శిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య వివరాలు వెల్లడించారు. బనగానపల్లె మండలం పలుకూరు గ్రామానికి చెందిన సంపంగి శ్రీరాములు, యనకండ్ల గ్రామానికి చెందిన సుబ్రమణ్యం ఈ నెల 8న శిరివెళ్ల మండలం వెంకటాపురం గ్రామంలోని పల్లపు నాగాంజనేయులు ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. నిందితుడు సంపంగి శ్రీరాములును పోలీసులు అదుపులోకి తీసుకోగా మరో నిందితుడైన సుబ్రమణ్యం పరారయ్యాడు. సంపంగి శ్రీరాములు నుంచి రూ.1.70 లక్షల విలువ చేసే రెండు బంగారు చైన్‌లు, మూడు బంగారు ఉంగరాలు, ఒక జత బంగారు బుట్ట కమ్మలు, ఒక జత చిన్న మాటీలు, 15 తులాల వెండి కాళ్ల పట్టీలతో పాటు రూ.15 వేల నగదును రికవరీ చేశారు. అలాగే జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ దొంగతనం కేసుకు సంబంధించి రెండు తులాల బంగారు చైన్, ఒక జత బంగారు కమ్మలు, 23 తులాల వెండి పట్టీలు సైతం స్వాధీనం చేసుకున్నారు. శ్రీరాములు గురించి సమగ్రంగా దర్యాప్తు నిర్వహించగా కర్నూలు, ఓర్వకల్లు, తుని, అచ్చంపేట, కనిగిరి, బేతంచర్ల, నందివర్గం, వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పలు ఆలయాలు, ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు 15 కేసులు నమోదయ్యాయి. నందివర్గం పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్‌తోపాటు నందివర్గం, బేతంచర్ల పీఎస్‌లలోని కేసుల్లో ఎన్‌బీడబ్ల్యూలు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. సంపంగి శ్రీరాములును అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరురచగా న్యాయమూర్తి రిమాండుకు ఆదేశించారు. కార్యక్రమంలో శిరివెళ్ల సర్కిల్ సీఐ వంశీధర్, ఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది నాగేష్, ప్రసన్న కుమార్, శేషన్న, బాల సుబ్బయ్య, నీలకంఠం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వివాహిత బలవన్మరణం

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 8 : నంద్యాల మండలం అయ్యలూరు మెట్ట గ్రామానికి చెందిన రాణి (30) ఇంట్లో ఉరి వేసుకొని బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంది. రాణికి తన మేనమామ భూపాల్‌తో 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. పిల్లలను స్కూల్‌కు పంపించకుండా ఇంట్లోనే ఉంచుకోవడంతో భూపాల్ భార్యను మందలించాడు. ఈ విషయంపై ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో బుధవారం రాత్రి తిరిగి ఇద్దరు ఫోన్‌లో తగవుపడ్డట్లు స్థానికులు తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన రాణి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల జీజీహెచ్‌కు తరలించారు. మృతురాలు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నదని, ఆ నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుందని తల్లి శీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

ఆదోని, ఫిబ్రవరి 8: ఆదోని పట్టణంలోని ఎస్కేడి కాలనీలోని సఫారీ బిల్డర్స్‌లో నివాసం ఉంటున్న రమేష్ (28) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. సఫారీ బిల్డర్స్‌లోని డ్రైవర్‌తో పాటు వాచెమెన్‌గా పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. అయితే అప్పులు అధికమవడంతోనే తన కుమారుడు మృతి చెందాడని తల్లి నాగలక్ష్మి బోరున విలపించారు. మృతిడికి భార్య నాగివేణితో పాటు ఇద్దరు పిల్లలు సంతానం. తలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అభూత కల్పన

గౌరు దంపతులు



మాట్లాడుతున్న గౌరు దంపతులు

కల్లూరు, ఫిబ్రవరి 8: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఓ అభూత కల్పన ఉందని టీడీపీ పాణ్యం, నందికొట్కూరు ఇన్‌చార్జిలు గౌరుచరిత, గౌరు వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం తమ స్వగృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపుల్లో వాస్తవ ఖర్చులతో పోల్చితే భారీ వ్యత్యాసం ఉందన్నారు. బుగ్గన అంకెల గారడీ తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదని, మైనారిటీలకు ఓ టాన్ బడ్జెట్‌లో అన్యాయం చేశారని అన్నారు. రూ.13వేల కోట్లు రెవెన్యూ లోటు ఉంటే రూ.44 వేల కోట్లు, రూ.33వేల కోట్లు ద్రవ్యలోటును 60వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. వైసీపీ హయాంలో ఏపీలో అప్పులు రెట్టింపు అయ్యాయని, ప్రస్తుతం ఏపీ అప్పులు 11.58 లక్షల కోట్లని, 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రేట్లు అధికమని గౌరు దంపతులు స్పష్టం చేశారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌ల్లో వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని, నాడు నేడు పేరుతో పాఠశాలలకు రంగులు వేసి రూ.3కోట్లు అవినీతి చేశారని విమర్శించారు. వైసీపీ పని అయిపోయిందని, టీడీపీ ప్రభుత్వం రాగానే ప్రజా బడ్జెట్‌ను ప్రవేశ పెడతామని వారు స్పష్టం చేశారు.

ఇది అంకెల గారడీ బడ్జెట్: ఆకెపోగు



మాట్లాడుతున్న ఆకెపోగు ప్రభాకర్

గూడూరు, ఫిబ్రవరి 8: ఏపీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి ఇన్‌చార్జ్ ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. గురువారం గూడూరులో పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమి లేవన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11. 58లక్షల కోట్లు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో మడంల టీడీపీ అధ్యక్షు డు ఎల్ సుధాకర్ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయు డు, మన్నన్ బాషా, సుమన్ బాబు పాల్గొన్నారు.

కాల్వబుగ్గ హుండీ ఆదాయం రూ.6,37,404



కాల్వబుగ్గలో హుండీ లెక్కిస్తున్న భక్తులు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 8: మండలంలోని కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయంలో గురువారం దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఈవో డీఆర్‌కేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. పది నెలల హుండీ లెక్కింపు రూ.6,37,404 రాగా, అన్నదాన హుండీ లెక్కింపు రూ.8,683 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణ శర్మ, కల్లె లక్ష్మీనరసింహ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



మాట్లాడుతున్న ఎర్రబోతుల పాపిరెడ్డి

కర్నూలు(న్యూసిటీ), ఫిబ్రవరి 8: రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనంలో నూతనంగా ఉమ్మడి జిల్లాకు వచ్చిన ఎంపీడీఓలతో జడ్పీ చైర్మన్, సీఈఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, డీఎల్‌డీఓ బాల క్రిష్ణారెడ్డి, ఆదోని డీఎల్ డీఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఈవో బాధ్యతల స్వీకరణ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 8: జిల్లా విద్యాశాఖ అధికారిగా శ్యామేల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. డీఈవోగా అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలో పని చేశారు. ప్రస్తుతం ఏపీ మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు బదిలీపై రానున్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కోడుమూరు(రూరల్), ఫిబ్రవరి 8: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీఎన్‌జీవో తాలుకా అధ్యక్షుడు శ్రీనివాసయాదవ్, కార్యదర్శి కే.ముర్తుజావలి గురువారం ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించి పెం డింగ్ డీఏలు, పీ ఆర్సీ బకాయిలు, జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ రుణాలు, సరెండర్ లీవుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ అమలులో జాప్యం అయినందున 30 శాతం ఐఆర్ విడుదల చేయాలని కోరారు.

పోస్టల్ పథకాలను వినియోగించుకోవాలి

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 8: పోస్టల్ శాఖ చేపడుతున్న పథకాలను వినియోగించుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎ.చంద్రమౌళీశ్వరరెడ్డి కోరారు. ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామంలో గురువారం పోస్టల్ పథకాలపై ర్యాలీ చేశారు. గ్రామీణ ప్రజల కోసం తపాలా బీమా, ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన, ఆర్డీ, టైం డిపాజిట్ పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో మెయిల్‌వర్సర్స్ భాస్కరరావు, రాజు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.





పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఆశా వర్కర్లు, గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో ధర్నా చేస్తూ..

చలో విజయవాడపై ఉక్కుపాదం

- ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు
- గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో దిగ్బంధం

కర్నూలు(హాస్పిటల్), ఫిబ్రవరి 8: ఆశా వర్కర్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. చలో విజయవాడకు వెళ్తున్న ఆశాలను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. విజయవాడ వెళ్లేందుకు జిల్లాలోని కర్నూలు, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం తాలుకాల నుంచి 200 మంది రైలులో వెళ్లేందుకు బుధవారం సాయంత్రం గుం తకల్లు రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఆశా కార్యకర్తలపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. రైల్వే స్టేషన్‌లో ఉన్న ఆశాలను అదుపులో తీసు కుని రెండు, మూడు గదుల్లో నిర్బంధి ంచారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ కర్నూలు జిల్లాకు చెందిన ఆశా వర్కర్లు గుంతకల్లు రైల్వేస్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి మాట్లాడుతూ చలో విజయవాడ కార్యక్రమానికి భగ్నం చేయడానికి పోలీసులు తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. ధర్నాకు అనం తపురం సీఐటీయూ నాగరాజు, యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

గూడూరు: సమస్యల పరిష్కారానికి ఆశావర్కర్లు చేపట్టిన చలో విజయవాడకు వెళ్లకుండా ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని అక్రమ అరెస్టులు చేయిస్తుందని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జే.మోహన్ అన్నారు. గురువారం గూడూరు మండల పరిధిలో ఆశా వర్కర్లు చలో విజయవాడకు వెళ్లేందుకు పయనం కాగా, అక్కడికక్కడ పోలీసులు అడ్డుకుని కొందరిని స్టేషన్లకు తరలించారు. మరికొంత మందికి నోటీసులు అందజేశారు. ముందస్తు జాగ్రత్తగా నలుగురు ఆశా వర్కర్లనులను అదుపులోకి తీసుకుని సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్‌ఐ వీరయ్య తెలిపారు. అలాగే పది మంది ఆశాలకు ముందు జాగ్రత్తగా నోటీసులు అందించామన్నారు. ఈసందర్భంగా జే.మోహన్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడకు వెళ్లేందుకు ప్రయత్నించగా.. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన బాలోత్సవం

- పట్టుదల, తపనతో విజయం
- మానవతా విలువలు నేర్పేవే కళలు
- ఇన్‌చార్జి డీఈవో శ్యామేల్ పాల్, జి.పుల్లయ్య



మాట్లాడుతున్న జి.పుల్లయ్య

కర్నూలు(ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 8: కర్నూలులో బాలోత్సవం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. 3వ పిల్లల పండుగతో కర్నూలు నగరంలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో సందడి నెలకొంది. తొలుత జాతీయ జెండాను ఇన్‌చార్జి డీఈవో శ్యామేల్ పాల్, కర్నూలు బాలోత్సవ జెండాను బాలోత్సవం గౌరవాధ్యక్షుడు జి.పుల్లయ్య ఎగురవేశారు. కళ్యాణమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాలోత్సవం అధ్యక్షుడు డాకే బడే సాహెబ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో ఇన్‌చార్జి డీఈవో శ్యామేల్ పాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చన్నారు. సాంస్కృతిక అంశాల పట్ల అవగాహన పట్టు ఉంటే చిన్ననాటి నుండే నైతిక విలువలు అలవడుతాయన్నారు. మానవతా విలువలను నేర్పేవే కళలని అన్నారు. జ్ఞానం అందరిలో ఉంటుందని, ఆ జ్ఞానాన్ని వెలికి తీయడమే ఉపాధ్యాయుల పని అన్నారు. దాన్ని బట్టి విద్యార్థులకు చదువు వస్తుందన్నారు. బాలోత్సవం గౌరవాధ్యక్షుడు, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ పట్టుదల, కృషి ఉంటే మనిషి ఏదైనా సాధించగలరన్నారు. నాలెడ్జ్ పుస్తకం ద్వారా వస్తుందని, జనరల్ నాలెడ్జ్ లోకంలో తిరగడం ద్వారా వస్తుం దన్నారు. బాలోత్సవ సలహాదారులు, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ అనేకానేక అపజయాలు కూడా భవిష్యత్తులో వచ్చే విజయానికి పునాదిరాళ్లవుతాయన్నారు. అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి పిన్నమనేని మురళీ కృష్ణ మాట్లాడుతూ బాలోత్సవాన్ని మరింత విస్తరింపజేయాలన్నారు. విద్యార్థులకు క్లాసికల్ డ్యాన్స్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల సీఈవో విల్సన్, కర్నూలు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జేఎస్ శేషయ్య, కల్చరల్ కార్యదర్శి ఎం.పి.బసవరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కెంగార మోహన్, ప్రైవేటు విద్యాసంస్థల యూని యన్ జిల్లా అధ్యక్షుడు బి.వాసుదేవయ్య, రవీంద్ర టాలెంట్ స్కూల్స్ అధి నేత పీబీవీ సుబ్బయ్య పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థిని

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న పి.రామచంద్రయ్య

కర్నూలు(న్యూసిటీ), ఫిబ్రవరి 8: కేంద్ర కార్మిక సంఘాలు, జాతీయ కిసాన్ మోర్చా, రైతు సంఘాలు ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్క రించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 2020-2021 సంవత్సరంలో జరిగిన రైతు ఉద్యమ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను నరేంద్ర మోదీ అమలు చేయలే దని అన్నారు. ఉపాది కూలీలకు కనీస వేనతం రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్‌రాధాక్రిష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఎన్‌టీయూసీ జిల్లా నాయకులు నరసింహులు, నారాయణ, రామక్రిష్ణ పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి: ఏవో



మాట్లాడుతున్న ఏవో రవిప్రకాష్

కోడుమూరు, ఫిబ్రవరి 8: రబీలో రైతులు వేసే పంటల వివరాలను తప్పకుండా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ రూతమ్మ ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీకేల్లో రసాయనిక ఎరువులతో పాటు పురుగుమందులు కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వివిధ శాలకు సంబంధించిన అధికారులు వారి శాఖల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య, తహసీల్దార్ గురుప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసులు, ఈవోఆర్‌డీ మంజుల, ఉపాధి హామీ పథకం ఏపీవో మొద్దీన్, వెలుగు ఏపీఎం పుష్పావతి, ఎంఈవో శరభయ్య, గ్రామ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సంజీవ్‌రావు, సుధాకర్, మహీంద్రనాథ్ పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

చాగలమర్రి, ఫిబ్రవరి 8: మండలంలోని గొడిగనూరు గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతిపరుడు, రైతు బాల వీరయ్య (70) గురువారం పాము కాటుకు గురై మృతి చెందాడు. తన పొలంలో నీరు కడుతుండగా పాముకాటుకు గురై మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. పాముకాటుతో మృతి చెందిన బాల వీరయ్యకు ప్రభుత్వపరంగా సాయం అందించాలని కుటుంబీకులు కోరారు. ఆయన మృతి పట్ల టీడీపీ నాయకులు సంతాపం ప్రకటించారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి: కిరణ్మయి



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కిరణ్మయి

కోడుమూరు, ఫిబ్రవరి 8: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కలిసికట్టుగా పోరాడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఎస్సీ సెల్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిరణ్మయి అన్నారు. గురువారం స్థానిక స్నేహ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆమె దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం టీడీపీ గాలి వీస్తుందని, రాబోయే ఎన్నికల్లో 140 స్థానాల్లో టీడీపీ, జనసేన కూటమి గెలుస్తుందన్నారు. కోడుమూరులో రెండుసార్లు వైసీపీ గెలిచిందని అయితే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి పైపు లైను ద్వారా కోడుమూరు పట్టణ ప్రజలకే కాకుండా అన్ని గ్రామాలకు కూడా నీటిని అందించామన్నారు. అలాగే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం టీడీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు టెలిఫోన్‌రాముడు, క్రిష్ణమూర్తి, వెంకట్రామిరెడ్డి ఆశ్రమం నిర్వాహకురాలు సుభాషిణి, తులసి పాల్గొన్నారు.

చట్టాన్ని ధిక్కరిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ



పోలకల్లులో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ

సి.బెళగల్, ఫిబ్రవరి 8: చట్టాన్ని ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తిమ్మారెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని పోలకల్లు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ తిమ్మారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో మద్యం, గుట్కా, పేకాట, మట్కా వంటివి ప్రోత్సహిస్తే క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేస్తానని హెచ్చరించారు. అలాగే తెలంగాణ మద్యాన్ని గ్రామాలలో విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అక్రమంగా ఇసుక తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

కర్నూలు(న్యూసిటీ), ఫిబ్రవరి 8: నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ బంగ్లా ఎదురుగానే మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా ఉంది. మ్యాన్‌హోల్‌కు ఇనుపరాడ్లతో తయారుచేసి బిగించిన రెండు మూతలు ఉండాలి. అయితే ఒకటి లేకపోవడంతో రాత్రి సమయాల్లో వాహనదారులు, పాదచారులు అందులో పడే ప్రమాదముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ ఇంటికి ఎదురుగా ఉన్న ఆయన దృష్టికి వెళ్లలేదంటే ముక్కున వేలేసుకోవాలని కొందరు ప్రశ్నిస్తున్నారు.



కమిషనర్ బంగ్లా ఎదురుగా వద్ద తెరిచి ఉన్న మ్యాన్‌హోల్

పతకాలతో తిరిగి రండి: టీజీ భరత్



కరాటే మార్షల్స్‌తో టీజీ భరత్

కర్నూలు(స్పోర్ట్స్), ఫిబ్రవరి 8: విశాఖపట్నంలో ఈనెల 9వ తేదీ నుంచి 11వ వరకు జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లా మార్షల్స్ పతకా లతో తిరిగి రావాలని టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. గురువారం స్థానిక మౌర్యఇన్‌లోని తన కార్యాలయంలో టీజీ భరత్ కరాటే మార్షల్స్‌కు వీడ్కోలు పలికారు. సాయి ప్రశాంత్, బాలాజి, నవీన్, జైరామ్ తేజ, రిషి, మహేందర్, మాస్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

హాకీ పోటీల లోగో ఆవిష్కరణ



లోగోను ఆవిష్కరిస్తున్న డా.శంకర్ శర్మ

కర్నూలు(స్పోర్ట్స్), ఫిబ్రవరి 8: 13వ రాష్ట్ర స్థాయి హాకీ సబ్ జూనియర్ హాకీ పోటీల లోగోను గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యనిపుణుడు డాక్టర్ .బి.శంక ర్‌శర్మ ఆవిష్కరించారు. గురువారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హాకీ అనగానే మేజర్ ధ్యాన్‌చంద్ పేరు గుర్తుకు వస్తుందన్నారు. దేశంలో హాకీ క్రీడలో ఒలింపిక్స్‌లో ఎన్నో పతకాలు వచ్చాయని గుర్తు చేశారు. హాకీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి సుధీర్ మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు స్టేడియం లో 13వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రామాంజ నేయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు టి.గంగాధర్, డి.ప్రవీణ్, జగదీష్, సబ్ జూనియర్ హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి: ఎస్టీయూ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 8: స్థానిక సలాంఖాన్ ఎస్టీయూ భవనంలో ఈనెల 10న జరిగే ఎస్టీయూ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.గోకారి, టీకే జనార్దన్ గురువారం పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్, హెచ్.తిమ్మన్న, ఆర్థిక కార్యదర్శి ఎంవీఎస్ఎన్ ప్రసాద్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ జి.నాగేశ్వరరావులు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో పీఆర్సీ, డీఏ, సరెండర్ లీవులు, జడ్పీపీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలు, మధ్యంతర భృతి, విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. జిల్లాలోని ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సి.బెళగల్, ఫిబ్రవరి 8: మండలంలోని ఇనగండ్ల, పోలకల్లు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారి సూర్యప్రకాశ్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, బాతురూములు ఉండేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. ఆయన వెంట బూతుల లెవల్ అధికారులు ఉన్నారు.

ఈ రోడ్డు నేను వేయించా.. ఎలా నడుస్తారో చూస్తా

- 21వ వార్డు ఎఫ్‌సీ ఐకాలనీలో వైసీపీ నాయకుడి దాష్టీకం
- ఎక్స్‌కవేటర్‌తో రోడ్డును తవ్వేసిన కార్పొరేటర్ భర్త



ఎఫ్‌సీఐ కాలనీ ఫేజ్-2లో తవ్వేసిన రోడ్డు

కల్లూరు, ఫిబ్రవరి 8: ఈ రోడ్డును తానే వేయించానని, దీనిపై ఎలా నడుస్తారో చూస్తానని 21వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు రోడ్డును తవ్వేసిన ఘటన కర్నూలు కార్పొరేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం ఉదయం 21వ వార్డు ఎఫ్‌సీఐకాలనీ ఫేజ్-2లో వైసీపీ నాయకుడు, కార్పొరేటర్ భర్త వైజ బాలచంద్రారెడ్డి గ్రావెల్ రోడ్డును కాలనీకి ఇరువైలా ఎక్స్‌కవేటర్ సాయంతో తవ్వేసిన ఘటన వెలుగు చూసింది. ఏడాదిన్నర కింద ఎఫ్‌సీఐ కాలనీ ఫేజ్-2లో రోడ్లు లేకపోవడంతో కార్పొరేటర్ వైజ అరుణకు సమస్యను వివరించామని కాలనీ వాసులు తెలిపారు. కాలనీలో రోడ్డు కోసం ప్రపోజల్ పంపి రోడ్డు శాంక్షన్ అయ్యి బిల్లులు వచ్చిన తర్వాత మీకు డబ్బులు ఇస్తానని తమ నుంచి కార్పొరేటర్ భర్త డబ్బు వసూలు చేశాడని కాలనీవాసులు తెలిపారు. ఏడాది దాటిందని, బిల్లులు వచ్చాయా అని సదరు కార్పొరేటర్ భర్తను అడగటంతో ఆయన చిర్రెత్తిపోయి నన్నే డబ్బులు అడుగుతారా..అంటూ హుంకరించి రోడ్డును తవ్వేశాడని కాలనీ వాసులు ఆంధ్రజ్యోతికి తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

రాష్ట్రానికి కర్నూలు జీజీహెచ్ ఆదర్శం

సూపరింటెండెంట్‌కు అభినందన వెల్లువ



సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కర్నూలు(హాస్పిటల్), ఫిబ్రవరి 8: కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు. గురువారం ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సూపరింటెండెంట్ వి.వెంకటరంగారెడ్డిని కలిసి సన్మానించారు. ముందుగా అవయవదానం చేసిన పావనీలత తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. డీఎంఈకి అభినందన: కర్నూలు జీజీహెచ్ చరిత్రలో మొట్టమొదటి సారిగా బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవాలను సేకరణ విజయవంతం కావ డంపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డా.నరసింహులు, ఆసు పత్రి సూపరింటెండెంట్‌ను అభినందించారు. డీఎంఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇటువంటివి రెగ్యులర్‌గా నిర్వహించాలని, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి బోధనాసుపత్రులను ఆదేశించారు. కర్నూలు జీజీహెచ్‌లో రెండు, మూడు రోజుల్లో అవయవదానం ద్వారా అవయవ సేకరణ, కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు నిర్వహించడంపై సూపరింటెండెంట్ వైద్యులను అభినందించారు.

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

పైసలిచ్చుకో.... నీరు నింపుకో

ట్యాంకర్ల ద్వారా గొర్రెల కాపరులకు తరలింపు



ట్యాంకర్‌కు నీటిని నింపుతున్న దృశ్యం

కౌతాళం, ఫిబ్రవరి 8: కౌతాళం దగ్గర రాజానగర్ క్యాంపు వద్ద నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్వహణ సిబ్బంది మామూళ్ళకు అలవాటు పడి రాత్రిళ్ల ట్యాంకర్లకు నీరు అమ్ముకుంటున్నారు. ట్యాంకులో వేసవి కాలానికి సరిపడే నీరు లేనందున ఉన్న నీటితోనే ప్రజల దాహార్తిని తీర్చాల్సి ఉంది. అయితే కర్ణాటక నుంచి గొర్రెలను యజమానులు మండలంలోని వివిధ గ్రామాలకు తరలించుకొని వచ్చారు. వాటికి ప్రతి రోజూ పదుల సంఖ్యలో నీళ్ళ ట్యాంకర్లను ఎస్ఎస్ ట్యాంకు నుంచి డబ్బుకు తీసుకుంటున్నారు. గొర్రెల కాపరుల నుంచి ట్యాంకుకు రూ.500 నుంచి రూ. వెయ్యి దాకా తీసుకొని నీరు ఇచ్చి పంపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ప్రతి రోజూ పదుల సంఖ్యలో ట్యాంకర్ల ద్వారా నీటిని తరలిస్తే వేసవికాలంలో గ్రామాల ప్రజలకు తాగునీరు కూడా దొరకదని రాజానగర్ వాసులు, టీడీపీ నాయకులు వెంకటపతి రాజు, రెడ్డప్ప తెలిపారు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు విచారణ చేసి నీటిని అమ్ముకుంటున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్యను ఫోన్‌లో వివరణ కోరగా స్పందించ లేదు.

వైసీపీలో భగ్గుమన్న విభేదాలు

● ఉప సర్పంచ్ కారును ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

మద్దికెర, జనవరి 8: మద్దికెర వైసీపీలో వర్గవిభేదాలు భగ్గుమన్నాయి. ఉపసర్పంచు ప్రమీలమ్మ కారుపై గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఉప సర్పంచ్ ప్రమీలమ్మ, భర్త రామాంజనేయులు గత కొన్నేళ్లుగా వైసీపీ పార్టీలో ఉంటున్నారు. అయితే.. గత కొన్ని రోజుల నుంచి కొంత మందితో వర్గవిభేదాలు ఉన్నాయి. దీంతో గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో ఇంటి ముందు ఉన్న కారుపై రాళ్లు వేయడంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఎస్ఐ రమేష్ బాబుకు ముస్బూరు ప్రమీలమ్మ దంపతులు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ ఎవరితో ఎలాంటి విభేదాలు లేవని, కావాలని ఎవరో దాడులు చేశారని ఆరోపించారు.

వైసీపీ మండల కోకన్వీనర్ తొలగింపు

హొళగుంద, ఫిబ్రవరి 8: ఆలూరు నియోజకవర్గ వైసీపీలో మంత్రి జయరాం, ఆలూరు వైసీపీ ఇన్‌చార్జి విరుపాక్షికి మధ్య వర్గ విభేదాలు పార్టీ క్యాడర్‌లో తీవ్ర అయోమయం నెలకొంది. హొళగుందలో బుధవారం నిర్వహించిన జగన్ కోసం.. నేను సిద్ధం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ఆలూరు నియోజకవర్గం సమన్వయకర్త విరుపాక్షి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీవై రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కో-కన్వీనర్ గా నెరణికి గ్రామానికి చెందిన కురువ రవిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై మండల వైసీపీ మాజీ కో-కన్వీనర్ బీరప్ప గురువారం మాట్లాడుతూ ఏమి తప్పు చేశానో... చెప్పకుండా తనను తొలగించడం అన్యాయమన్నారు. కేవలం జయరాం వర్గం అని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోగిలతోట మాజీ సర్పంచ్ వెంకటేష్, లింగా రెడ్డి, చాగప్ప, గాదిలింగప్ప, రేవన సిద్దప్ప, మర్లామడికి చంద్ర, నేనికప్ప, వెంకటేష్, గూళ్యం పూజారి గాదిలింగప్ప పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భారత్ రైస్, గోధుమలు

ఆదోని (అగ్రికల్చర్), ఫిబ్రవరి 8: పెరుగుతున్న ధరలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తక్కువ ధరకే ప్రతి కుటుంబానికి సన్న బియ్యం (భారత్ రైస్), గోధుమ పిండిని అందిస్తుందని కేడీసీఎంఎస్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. గురువారం మార్కెట్ యార్డు కార్యదర్శి రామ్మోహన్ రెడ్డిని కలిసి స్టాక్ పాయింట్ కోసం గోదామును కేటాయించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాఫెడ్ ద్వారా నేరుగా సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సన్న బియ్యాన్ని భారత్ రైస్ పేరుతో కిలో రూ.29, గోధుమపిండి కిలో రూ.27 చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వృత్తి విద్యలో విద్యార్థులు రాణించాలి

హాలహర్వి, ఫిబ్రవరి 8: విద్యార్థులు చదువుతో పాటు వృత్తివిద్యలో రాణించి ఉపాధి పొందాలని ఎజీబీవి ప్రిన్సిపాల్ పద్మావతి అన్నారు. గురువారం కెజీబీవి పాఠశాలలో ఏర్పాటు చేసిన స్కిల్స్ డెవలమెంట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలకు వృత్తి విద్యా నైపుణ్యత వల్ల ఎంతో మేలు జరుగుతుందని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సునీత పాల్గొన్నారు.

సస్పెండైన ఉపాధ్యాయుడిపై విచారణ

దేవనకొండ, ఫిబ్రవరి 8: విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో సస్పెండైన ఉపాధ్యాయుడు గణేష్‌పై గురువారం మాచాపురంలో పాఠశాలలో విచారణ జరిగింది. విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవరిస్తున్నాడని జిల్లాస్థాయి అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఉపాధ్యాయుడిపై విచారణ చేసి గత ఏడాది నవంబరు 23న సస్పెండ్ చేశారు. గురువారం డీఈవో ఆదేశాల మేరకు కోడుమూరు ఎంఈఓ వసంతలక్ష్మి ,బాలుర పాఠశాల హెచ్‌ఎం తైమూర్‌బాషా పాఠశాలలో 3,4,5,7 తరగతులకు చెందిన విద్యార్థినులను విచారించారు. ప్రస్తుతం ఉపాధ్యాయుడు గణేష్ ఈ నెల 1న కోడుమూరు మండలం బైనదొడ్డి గ్రామంలో విధులలో చేరినట్లు సమాచారం.

సబ్ కలెక్టర్‌ను చుట్టుముట్టిన మహిళలు

హొళగుంద, ఫిబ్రవరి 8: హొళగుందలో ఎన్ఏ (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్) స్థలాన్ని పరిశీలించేందుకు ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ గురువారం వచ్చారు. బీసీ కాలనీలో ఓ స్థలాన్ని పరిశీలిస్తుండగా కోటావీధి, బీసీ కాలనీకి చెందిన మహిళలు సబ్ కలెక్టర్‌ను చుట్టుముట్టారు. గతంలో సామూహిక మరుగుదొడ్లు ఉన్న స్థలాన్ని పడగొట్టారని, దీంతో మహిళలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్, తహసీల్దార్ ప్రసాద్ రాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



ర్యాలీ చేస్తున్న వాల్మీకులు

ఆదోని, ఫిబ్రవరి 8: వాల్మీకులను బీసీల జాబితా నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డా పార్థసరథి డిమాండ్ చేశారు. గురువారం వాల్మీకి పోరాట సమితి పాదయాత్ర కన్వీనర్ పరమేష్ నాయుడు ఆధ్వర్యంలో పెద్దతుంబలం గ్రామం నుంచి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వాల్మీకి నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి దీపకు వినతిపత్రం సమర్పించారు. టీడీపీ సీనియర్ నేత శ్రీకాంత్ రెడ్డి వాల్మీకుల మహా పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కల్లుబావి మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీలకంఠప్ప, పంపాపతి, టీడీపీ మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, వెంకటరాముడు సీతారామయ్య పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం

ఆదోని, ఫిబ్రవరి 8: ఆదోని పట్టణం శివారు ప్రాంతంలోని దాదాపీర ఫ్యాక్టరీ దగ్గర పశుగ్రాసంతో వస్తున్న ట్రాక్టర్ దగ్ధమైంది. సంతెకూడ్లూరు గ్రామానికి చెందిన మాలింగప్ప కురుకుంద గ్రామం నుంచి గ్రాసం తీసుకొస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

తెలుగుదేశంలోకి భారీగా చేరికలు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 8: రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు నియజకవర్గంలోని గోనేగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాల్లోని పెద్దమరివీడు, గంగవరం, గువ్వలదొడ్డి, చెన్నాపురం గ్రామాల నుంచి గురువారం మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తటస్థులు దాదాపు 100 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పెద్దమరివీడుకు చెందిన బోయ అర్జున్, కౌలుట్ల, వడ్డే రాజశేఖర్, నరసింహులు, లింగమయ్య, పురుషోత్తంతో పాటు మరో 50 మంది, గంగవరం వైసీపీ పార్టీకి చెందిన చిన్న భీమన్న, కృష్ణ, ఆకుల శివన్న, ఆకుల వెంకటరాముడు, హనుమంతరెడ్డి, ఆకుల రామప్పతో పాటు మరో వంద మంది, గువ్వలదొడ్డి వైసీపీ పార్టీ, తటస్థులు శేఖర్ గౌడ్, అంజనేయులు, యువరాజు, రాజేష్, యోహాన్‌తో పాటు మరో 40కుటుంబాలు, చెన్నాపురానికి చెందిన వైసీపీ నాయకులు వెంకటస్వామి, కురువ యంకన్న, మేకల యువరాజు, దాసరి వెంకటేష్, ఈడిగ భాస్కర్‌తోపాటు మరో 25కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారు బీవీని గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాల్మీకి శంకరయ్య, మాజీ సర్పంచ్ కాశీంవలి, నజీర్,మల్లికార్జున, కొండన్న గౌడ్, డీలర్ ఈరన్న, రంగన్న, శంకర్ గౌడ్, దేవదాస్, సురేష్ చౌదరి, రఘు, ఆదెప్పలు పాల్గొన్నారు.

● రైతులకు సాగునీరు,తాగునీరు రావాలంటే రాష్ట్రంలో సైకిల్ రావాలని,ఆదిశగా ప్రతిఒక్కరు బూతుస్థాయిలో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఆయాగ్రామాలనుంచి పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికలకు కేవలం 80రోజుల మాత్రమే ఉందని, ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మిగనూరులో టీడీపీ జెండా ఎగరాలని, తద్వారా రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు.

మాస్టర్ వీవర్స్ సంక్షేమానికి కృషి

నియోజకవర్గంలో ఉన్న మాస్టర్ వీవర్స్ సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మెడికల్ భవన్‌లో మాస్టర్ వీవర్స్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మాస్టర్ వీవర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను మాజీ ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాస్టర్స్ వీవర్స్ ఐక్యంగా ఉండేందుకు ఒక సంఘం ఏర్పాటు చేసుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాస్టర్ వీవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని మాహీ ఇచ్చారు. సమావేశంలో నాయకులు, మాస్టర్ వీవర్స్ నజీర్, చుంచు రంగస్వామి, మోనే వెంకటేష్, బుగుడే పరమేశప్ప, ఆడివప్ప, మిన్నప్ప, పంపయ్య, చేనేత మల్లి, మిన్నప్ప, మహేష్, ఈరన్నలు పాల్గొన్నారు.

జగన్ సాగనంపేందుకు బీసీలు సిద్ధం

గోనెగండ్ల: బీసీల ద్రోహి అవినీతి ముఖ్యమంత్రిని ఇక సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని వీదులల్లో పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చేన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, తిరుపతయ్యానాయుడు, రమేష్‌నాయుడు, తిమ్మారెడ్డి, జయరామ్‌గౌడ్, రాజేష్, పెద్దయ్య, విల్సన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల అడ్డా పత్తికొండ గడ్డ..



పత్తికొండలో మాట్లాడుతున్న కేఈ శ్యాంబాబు

పత్తికొండ, ఫిబ్రవరి 8 : బీసీల అడ్డా పత్తికొండ గడ్డ అని టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. గురువారం పత్తికొండ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం బీసీల నియోజకవర్గమని, మూడుసార్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన ఎస్వీ కుటుంబంపై 2009లో బీసీనాయకుడిగా కేఈ ప్రభాకర్‌ను ఆదరించి గెలిపించారన్నారు. అలాగే 2014లో తన తండ్రి కేఈ క్రిష్ణమూర్తిని గెలిపించారన్నారు. అయితే 2019 ఎన్నికలలో ఒక్కచాన్స్ ప్రభావంతో ఓటమిని చూడాల్సివచ్చిందని, ఈసారి పత్తికొండ గడ్డపై టీడీపీ జెండా తిరిగి ఎగరవేయడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు అవినీతి, అక్రమాలకు ఇచ్చినంత ప్రాధాన్యత అభివృద్ధిపై లేదన్నారు. ఇంటింటికి వెల్లి వైసీపీ అరాచకాలపై ప్రజలకు వివరిస్తూ టీడీపీ అందించే పథకాలను వారికి తెలియచేయాల్సి బాధ్యత అందిరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, తిరుపాల్, రామానాయుడు, సోమ్లానాయక్, లోక్‌నాథ్, కాకర్ల లక్ష్మీనారాయణ, సింగం శ్రీను, రామక్రిష్ణ, కడవలసుధాకర్, బిటిగోవింద్‌లతోపాటు పలువురునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ గ్రాఫ్ పడిపోయింది..



టీకొట్టు వద్ద మాట్లాడుతున్న తిక్కారెడ్డి

కోసిగి, ఫిబ్రవరి 8: రాష్ట్రంలో వైసీపీ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని.. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం వందగల్లు గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆంజనేయస్వామి, ఈశ్వరస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను మహిళలు తిక్కారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి రోడ్ల ప్యాచ్ పనులకు శంకుస్థాపనలు చేయడం దేశంలో ఏ ఎమ్మెల్యే కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జ్ఞానేష్, టీడీపీ నాయకులు వక్రాణి వెంకటేశ్, నాడిగేని అయ్యన్న, రంగన్న, భరద్వాజశెట్టి, వీరారెడ్డి, పంపాపతి, కోసిగయ్య, ఈరయ్య, నరసింహులు, లింగమూర్తి, నర్సారెడ్డి, ఫక్కీరప్ప ఉన్నారు.

● వందగల్లు గ్రామంలో ఎంకాం చదివిన బాషా అనే నిరుద్యోగి ఉద్యోగ నోటిఫికేషన్లు లేక గ్రామంలోని టీ కొట్టును పెట్టుకుని ఉపాధి పొందుతున్నాడు. గ్రామంలో పర్యటిస్తున్న తిక్కారెడ్డికి నిరుద్యోగి బాషా వద్దకు వెళ్లి నిరుద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక మూడేళ్ల పాటు కోచింగ్ సెంటర్లలో ఉండడం జరిగిందని, దీంతో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండటంతో సొంతూరులోనే టీకొట్టును పెట్టుకుని జీవనం చేస్తున్నట్లు బాషా తిక్కారెడ్డికి వివరించారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఇలా ఇబ్బందులు పడుతున్నారని, చదివిన చదువులు పక్కనపెట్టి నిరుద్యోగులు కూలీ పనులు, సెంట్రింగ్, బేల్దార్ పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.3వేలు నెలా నెలా నిరుద్యోగ భృతిని, రూ.2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు.

రైతుల సంక్షేమం పట్టని జగన్ ప్రభుత్వం

● కరువు పరిహారం చెల్లించాలంటూ ధర్నా



పత్తికొండలో ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 8: రైతులను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహేబ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబీరసూల్ అన్నారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ ఇంత వరకు ఏ రైతుకు కూడా పైసా నష్టపరిహారం అందిన దాఖాలు లేవన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమంటూ గొప్పలు చెప్పుకునే జగన్ రెడ్డి రైతుల పట్ల ఇంత వివక్షత చూపడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తుగ్గలి సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్, సీపీఐ, రైతు, ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు, గురుదాసు, ఈరన్న, ఉమాపతి, వెంకట్రామిరెడ్డి, నెట్టికంటయ్య, నర్సారావు, గుండుబాషా పాల్గొన్నారు.

ఆదోని రూరల్: ఆదోనిని కరువు మండలంగా ప్రకటించి నెలలు గడుస్తున్న ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టలేదని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మప్ప ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి వారు గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రజినీ కాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వెల్దుర్తి, ఫిబ్రవరి 8 : మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గురువారం తహసీల్దార్ అనంత ఆచారి, ఎంపీడీవో శివశంకరప్ప పరిశీలించారు. నార్లాపురం, అల్లుగుండు, బోయినపల్లి, రామళ్లకోట, రత్నపల్లె తదితర 16 గ్రామాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, సమస్యలు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో త్వరలో వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వీరి వెంట ఆర్ఐ మస్తాన్, విఆర్ఏలు ఉన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

పెద్దకడుబూరు , ఫిబ్రవరి 8: ప్రతి ఒక్క వహనాదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని ఎస్ఐ మహేష్ కూమార్ అన్నారు. గురువారం గోల్లలదొడ్డి దగ్గర కోసిగి-ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

నందవరం, ఫిబ్రవరి 8: నాగలదిన్నె బ్రిడ్జి దగ్గర గురువారం కర్ణాటక మద్యంను ఎస్ఐ తిమ్మయ్య పట్టుకున్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణా- రాయలసీమ సరిహద్దుల దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా 480 కర్ణాటక మద్యం బాటిళ్లను కనకవీడు గ్రామానికి చెందిన గిడ్డయ్య తీసుకొస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, పరమేష్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

మంత్రాలయం, ఫిబ్రవరి 8: మండలంలోని చౌలహల్లి గ్రామంలో దళిత మహాలక్ష్మికి సంబధించిన భూ వివాదంపై డీఎస్పీ సీతారామయ్య విచారించారు. గురువారం మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబుతో కలిసి బాధితురాలు మహాలక్ష్మి సాక్ష్యులతో వెళ్లి సర్వేనెంబరు.19/బీ1ఏలో ఉన్న 2.89 ఎకరాల భూమిని పరిశీలించారు. అప్పట్లో నమోదైన కేసు వివరాలపై విచారించారు. భూవివాదం కావడంతో సాక్షులను విచారించి కేసు దర్యాప్తు త్వరితగతిన ముందుకు సాగేటట్లు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

మంత్రాలయం, ఫిబ్రవరి 8: మండలంలోని చిలకలడోన, మాధవరం, సూగూరు తదితర గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి జయరాజు, ఎరుకుల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు వీరేష్ కోరారు. గురువారం ఎంపీడీవో మునెప్పకు వినతి పత్రం అందజేశారు.

రెండో రోజూ కొనసాగిన నిరాహార దీక్ష

ఆస్పరి, ఫిబ్రవరి 8: నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించి, గ్రామీణ రహదారులు వేయించాలని టీడీపీ సర్పంచులు, ఎంపీటీసీలు చేపట్టిన నిరాహార దీక్ష గురువారంతో రెండో రోజుకు చేరుకుంది. ఎంపీటీసీలు నరసప్ప, రహీంతుల్లా, ప్రభావతమ్మ, సర్పంచ్ ఆంజనేయ దీక్షలో కూర్చున్నారు.

ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు

తుగ్గలి, ఫిబ్రవరి 8: ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తామని వైద్యులు ప్రవీణ్ కుమార్, ఎంఈవో రమావెంకటేశ్ గౌడు తెలిపారు. గురువారం తుగ్గలిలో వారు మాట్లాడుతూ నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామన్నారు. 1వ సంవత్సరం నుంచి 19ఏళ్ల వయస్సు గల వారందరికీ తప్పకుండా ఈ మాత్రలు వేయించుకోవాలన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

తుగ్గలి, ఫిబ్రవరి 8: జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు చందూ నాయక్ తెలిపారు. గురువారం తుగ్గలి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి రాజు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, రెండో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. వైజాగ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

మద్దికెర, జనవరి 8: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని విద్యాధికారి రంగస్వామి, ఇన్‌చార్జి ఎంపీడీవో స్వర్ణలత, జడ్పీటీసీ డి.మురళీధర్ రెడ్డి, సర్పంచు బండారు సుహాసిని అన్నారు. గురువారం స్థానిక డీపీఏపీ కమ్యూనిటీ హాలులో స్థానిక శ్రీవిద్యాసాయి పాఠశాలకు చెందిన విద్యార్థినులు క్రీడల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం రావడంతో రాణించడంతో ఎండీ వెంకటమాధవ్ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ మద్దిలేటి స్వామి, మాజీ ఎంపీపీ మల్లికార్జున యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ బాల సునీత, మాజీ ఎంపీటీసీ డి.శ్రీనివాసు యాదవ్, పీఈటీలు సంజప్ప, రంగస్వామి పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

మద్దికెర, జనవరి 8: మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తహసీల్దార్ రజాక్‌వలి అన్నారు. గురువారం మండలంలోని మదనంతపురం, హంపా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, మరుగుదొడ్లు, విద్యుత్, ర్యాంపు సౌకర్యాలు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. మండలంలో మొత్తం 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, వీఆర్వో రషీద్ ఉన్నారు.

డీఎస్సీ అంతా ఒక బూటకం: టీడీపీ

మద్దికెర, జనవరి 8: డీఎస్సీ అంతా ఒక బూటకమని.. జగన్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్ల చల్లిందని జిల్లా టీడీపీ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు ఆరోపించారు. గురువారం మాట్లాడుతూ నాలుగున్నరేళ్లకు పైగా ఊరించి ఎన్నికల ముందు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పూనుకొందని, అయితే ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీతో ఒరిగిందేమీ లేదన్నారు. 2024 ఎన్నికలో టీడీపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షులు శివప్రసాద్ యాదవ్, టీడీపీ నాయకులు గడ్డం మల్లికార్జున తదితరులు ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

తుగ్గలి, ఫిబ్రవరి 8: టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు, బాలన్న, పట్టణ అధ్యక్షులు లక్ష్మణస్వామి, రవి యాదవ్ అన్నారు. గురువారం జొన్నగిరిలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పాలని, టీడీపీ అధినేత చంద్రబాబుతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని అన్నారు. శుక్రవారం జొన్నగిరిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తామని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు. సమావేశంలో సర్పంచు ఓబులేసు, సంగాల క్రిష్ణ, బలరాముడు, మీసాలశేఖర్, జయరాముడు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి

గోనెగండ్ల ఫిబ్రవరి 8: వేసవి రాక ముందే గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమవుతుంది. అధికారులు స్పందించి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీలు కోరారు. గురువారం ఎంపీడీవో సమావేశ భవనంలో మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ నసూరుద్దీన్ అధ్యక్షత వహించారు. సర్పంచ్‌లు తమ గ్రామాల్లో నెల కొన్ని తాగునీటి సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ పంచాయతీల దగ్గర నిధులు లేక పోవడంతో గ్రామాభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని, ప్రజలలో చులకన అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సోనిబాయి, ఈవోఆర్‌డీ నాగేష్, ఏపీఎం, ఎంఈవో రామాంజినేయులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

ఆదోని (అగ్రికల్చర్), ఫిబ్రవరి 8: ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో ఆదోని నియోజకవర్గం ఏపీ ఆర్ఆర్ క్లబ్ క్రీడాకారులు మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. షటిల్ టోర్నమెంట్‌లో మొదటి స్థానం కాసిం, మనోజ్ ద్వితీయ స్థానంలో ఉదయ్‌కుమార్ ప్రభాకర్, మూడో స్థానంలో గోవర్ధన్, రామనాయుడు కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయి పోటీలలో కాశీ మనోజ్ మూడో స్థానంలో నిలిచినట్లు ఏపీ ఆర్ఆర్ క్లబ్ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి తెలిపారు. క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయి అన్నారు. సీనియర్ సిటిజన్ విట్టా సరేంద్రబాబు, హరినాథ్ రెడ్డి, వెంకటేష్ బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు

ఆలూరు, ఫిబ్రవరి 8: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆలూరు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ గురువారం విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ షర్మి నాయకత్వంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు.

ఆశా వర్కర్ల ఆరెస్టు



గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో ఆశావర్కర్లు

హక్కుల సాధన కోసం చలో విజయవాడకు వెళ్తున్న ఆశా వర్కర్లను గుంతకల్ రైల్వేస్టేషన్‌లో పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. పత్తికొండ, తుగ్గలి, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, మంత్రాలయం మండలాలకు చెందిన ఆశావర్కర్లు బుధవారం రాత్రి అమరావతి రైలు ద్వారా విజయవాడకు వెళ్లేందుకు గుంతకల్‌రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. పోలీసులు వారిని అదుపులోతీసుకుని స్టేషన్‌లో ఓగదిలో ఉంచారు. ఉదయం వారిని విడిచిపెట్టి ఇళ్లకు పంపించారు. ప్రభుత్వం అరెస్టుతో తమ ఉద్యమాన్ని ఆపలేరని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని గురువారం ఆంధ్రజ్యోతి వాపోయారు. - **ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్**